

దంతాలపల్లి: పెద్దముప్పారంలో ఓటు వేసేందుకు బారులు తీరిన ప్రజలు



చిన్నగూడూరు: ఉగ్గంపల్లిలో ఓటు వేసేందుకు క్యూలైన్లో ఉన్న ఓటర్లు



మరిపెడ: ఓటుహక్కు వినియోగించుకునేందుకు క్యూలైన్లలో వేచి ఉన్న ఓటర్లు

# ముగిసిన పోలింగ్..

- కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు
- ఓటు వేసేందుకు ఉత్సాహం చూపిన యువత
- ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు
- పోలింగ్ సరళిని పరిశీలించిన బీఆర్ఎస్ అభ్యర్థి రెడ్యానాయక్
- ఓటు వేసిన మంత్రి సత్యవతిరాథోడ్
- ఆకట్టుకున్న ఆదర్శ పోలింగ్ సెంటర్లు
- కురవి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీ కవిత



మరిపెడ: పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్




నర్సింహులపేట: గోపతండాలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులు తీరిన ఓటర్లు



చిన్నగూడూరు: మేఘ్యాతండాలో మొదటిసారి ఓటుహక్కు వినియోగించుకున్న గిరిజన యువతులు



నర్సింహులపేట: కౌసల్యదేవిపల్లిలో ఓటు వేసి వస్తున్న వృద్ధుడు



చిన్నగూడూరు: సిబ్బంది సహాయంతో ఓటు వేసి వస్తున్న వృద్ధుడు

నర్సింహులపేట, నవంబర్ 30: డోర్నకల్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్ర 5 గంటలకు ముగిసింది. ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. మొదటి సారి ఓటు వేసిన వారు సంతోషం వ్యక్తం చేశారు. వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీల్‌చైర్లు ఏర్పాటు చేశారు. నర్సింహులపేట మండలంలో 26 పోలింగ్ కేంద్రాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ పోలింగ్ సరళిని పరిశీలించారు. ముంగిమడుగులో తోపులాట కావడంతో తొర్రూరు డీఎస్పీ వెంకటేశ్వర బాబు గొడవ జరగకుండా క్యూ లైన్ ఏర్పాటు చేశారు. జయపురం, ముంగిమడుగు, పడమటిగూడెం గ్రామాల్లో సాయంత్రం 5 గంటల సమయంలో ఓటర్లు బారులు తీరారు. ఎలాంటి గొడవ లేకుండా ఎస్సై సతీశ్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**కురవిలో..**

కురవి: ఉమ్మడి కురవి మండలంలో 56 కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కురవి, అయ్యగారిపల్లి, సీరోలు, కాంపల్లి గ్రామాల్లోని ఆదర్శ పోలింగ్ కేంద్రాల్లో ఐకేపీ సిబ్బంది డప్పు చప్పుళ్ల మధ్య ఓటర్లను ర్యాలీగా కేంద్రం వరకు తీసుకొచ్చారు. పూలు చల్లి, మంగళహారతులతో స్వాగతం పలికారు. పెద్దతండా పాఠశాలలోని 67వ పోలింగ్ కేంద్రంలో మంత్రి సత్యవతి రాథోడ్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనది, బలమైనది, శక్తివంతమైనది అన్నారు. ఓటు వేసేటప్పుడు జాగ్రత్తగా ఆలోచించి వేయాలని ప్రజలను కోరారు. ఓటు వేయకపోతే తీవ్రనష్టం వాటిల్లుతుందని, ఎన్ని అవాంతరాలు వచ్చినా సమయాన్ని కేటాయించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. తొమ్మిది ఏళ్లలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధికి బాసటగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కురవిలో ఎంపీ మాలోత్ కవిత పరిశీలించారు. కొన్ని కేంద్రాల్లో ఐదు గంటలయినా పూర్తి కాకపోవడంతో పోలింగ్ కొనసాగింది.

**మరిపెడలో..**

మరిపెడ: మరిపెడలో డోర్నకల్ ఎస్టీ రిజర్వ్‌డ్ నియోజకవర్గ కేంద్రం ఎన్నికల రిటర్నింగ్ అధికారి నర్సింహారావు నేతృత్వంలో పోలింగ్ నిర్వహించారు. ఉదయం మందకొడిగ సాగిన పోలింగ్ మధ్యాహ్నం తర్వాత ఓటర్లు భారీగా తరలివచ్చారు. దివ్యాంగుల కోసం దివ్యాంగ ఆదర్శ పోలింగ్ కేంద్రంతో పాటు వీల్‌చైర్స్ ఏర్పాటు చేశారు. మరిపెడలోని పోలింగ్ కేంద్రాలను బీఆర్ఎస్ అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు పరిశీలించారు.




చిన్నగూడూరు: ఓటు వేస్తున్న రవిచంద్ర

**డోర్నకల్‌లో..**

డోర్నకల్: మండలంలోని 41 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ 163 పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. చిల్కోడు 171 పోలింగ్ బూత్‌లో వీవీఎం మొరాయించడంతో గంట సేపు పోలింగ్ నిలిచిపోయింది. టెక్నికల్ సిబ్బంది సరిచేయడంతో యాథావిధి పోలింగ్ నిర్వహించారు. మున్సిపాలిటీ, మండలంలోని గ్రామాల్లో ఎంపీ మాలోత్ కవిత కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. ఎంపీ వెంట మున్సిపల్ చైర్మన్ వీ వీరన్న, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కే విద్యాసాగర్, కౌన్సిలర్ బీ అశోక్, నాయకులు ఎం పాట్ని, ఎం పాషా, డీ కృష్ణ, రహీం, వీరయ్య ఉన్నారు.

***దంతాలపల్లిలో..*** దంతాలపల్లి: మండలంలో 16 గ్రామాల్లో 29 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఓటు వేశారు.

***ఉగ్గంపల్లిలో ఓటు వేసిన ఎమ్మెల్యే రెడ్యా***

చిన్నగూడూరు: మండలంలోని చిన్నగూడూరు, ఉగ్గంపల్లి గ్రామాల్లో 5గంటలు దాటినా ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రంలో ఉండడంతో వారికి ఓటువేసే అవకాశం కల్పించారు. ఉగ్గంపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి రెడ్యానాయక్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర ఓటు హక్కు వినియోగించుకున్నారు. 12,556 ఓటర్లకు 11,296 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని, 90శాతం పోలింగ్ నమోదైందని అధికారులు తెలిపారు.



నర్సింహులపేట: జయపురంలో ఓటు వేసేందుకు క్యూలైన్‌లో వేచి ఉన్న ఓటర్లు



దంతాలపల్లి: కొత్తగా ఓటు హక్కు వినియోగించుకున్న యువతులు



డోర్నకల్: పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు



ఓటు వేసేందుకు వృద్ధురాలిని వీల్‌చైర్‌లో తీసుకెళ్తున్న పోలీసులు




డోర్నకల్: ఓటు హక్కు వినియోగించుకున్న మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ



మరిపెడ: సీతారామపురంలో బారులు తీరిన ఓటర్లు